నేడు స్పౌజ్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దంపతులకు స్పౌజ్ బదిలీలు చేస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు గురువారం ఉదయం 10.30 గంటలకు స్పౌజ్ బదిలీలలో ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. మన జిల్లాలో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు వెళ్లగా ఇతర జిల్లాల నుంచి 51 మంది మన జిల్లాకు రానున్నారు. కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



గోవింద్‌పేట్ గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్

అర్హులందరికీ లబ్ధిచేకూర్చేందుకే గ్రామసభలు

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఆర్మూర్‌రూరల్/మోర్తాడ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధిచేకూర్చేందుకే ప్రజాపాలన గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. బుధవారం ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌తోపాటు మోర్తాడ్ మండలం సుంకెట్ లో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. సభలో వివిధ పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత గ్రామసభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, జాబితాలో అనర్హులు ఉంటే వారి పేర్లను తొలగిస్తామన్నారు. వివిధ కారణాలతో గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోలేని వారు ఈనెల 24 తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో, ప్రజాపాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, డీటీ హరిష్, పంచాయతీ కార్యదర్శి సుకన్య, మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, సూపరింటెండెంట్ బ్రహ్మనందం, డిప్యూటీ తహసీల్దార్ సుజాత, ఎంపీవో శ్రీధర్, ఏవో హరిష్‌కుమార్, మండలస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు

క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ సంస్థ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆవిష్కరించారు. అంతకుముందు కోర్టు ఆవరణలో జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల సైతం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి రసూల్‌బీ, వైస్‌ప్రిన్సిపల్ రాజేశ్వరి, జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సిద్ధమవుతున్న పార్టీలు

- ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- ఈ నెలాఖరులోపు ప్రకటించనున్న కాంగ్రెస్
- అధికార పార్టీ టికెట్ కోసం పోటీ పడుతున్న నేతలు
- ఈ దఫా అభ్యర్థిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

నిజామాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ త్వరలో షెడ్యూల్ ప్రకటించనుండటంతో తమ పార్టీల తరఫున అభ్యర్థులను బరిలోకి దింపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ దఫా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపడంతో పాటు సీటును మళ్లీ కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో పరిచయం ఉన్న నేతనే అభ్యర్థిగా ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. సిట్టింగ్ స్థానం కావడంతో ఒక్కరికే నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిల అభిప్రాయాలను తీసుకున్న నేతలు అభ్యర్థిని ప్రకటించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోకి దింపని బీఆర్ఎస్ ఈ దఫా ఎన్నికల్లో పోటీకి ఏర్పాట్లు చేస్తోంది.

మార్చి 29న పూర్తికానున్న పదవీ కాలం

ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతో పాటు టీచర్ ఎమ్మెల్సీల పదవీకాలం వచ్చే మార్చి 29న పూర్తికానుంది. ఇప్పటికే ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాను ప్రకటించింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లతో పాటు టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను ప్రకటించింది. వీరి కోసం ఆయా మండలాల పరిధిలో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల జాబితాను కూడా విడుదల చేసింది. ఈ ఎన్నికల కోసం ఇప్పటికే బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్యను అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాలను కొనసాగిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి

ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నేత జీవన్‌రెడ్డి ఉన్నారు. ఆయన పదవీకాలం మార్చి 29న పూర్తవుతుంది. ఈ దఫా ఆయన నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీని ఇవ్వాలని కోరుతున్నారు. ఒకవేళ అవకాశం రాకుంటే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. పార్లమెంట్‌లోనూ నిజామా బాద్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పార్టీలో కీలక నేత అయిన ఆయన మరో అవకాశం కోసం చూస్తున్నారు. ఒకవేళ ఆయన పోటీ నుంచి తప్పుకుంటే తమకు అవకాశం ఇవ్వాలని కరీంనగర్‌కు చెందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలను కలిశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులతో పాటు ఇతర జిల్లాలకు చెందిన నేతల ద్వారా ఎమ్మెల్సీ కోసం ప్రయత్నాలు కొనసా గిస్తున్నారు. ఆయనతో పాటు ఇతర నేతలు కూడా కొంత మంది పోటీ పడుతున్నారు. డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసిన హరికృష్ణ ప్రసన్నతో పాటు డీఎస్పీగా పనిచేసి పదవికి రాజీనామా చేసిన గంగాధర్ పోటీకి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ధర్మారానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ విద్యాసాగర్‌రావు కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. ఆయన ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. వీరితో పాటు మరికొంత మంది కూడా కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అధిష్టానం నిర్ణయం తీసుకోనుండటంతో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలుస్తూ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వారి ద్వారా ఢిల్లీ వరకు వెళ్లి ఏఐసీసీ నేతలను కలిసి వస్తున్నారు. ఈనెలాఖరు లోపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ నేతల ద్వారా తెలుస్తోంది.

ఈ దఫా పోటీకి బీఆర్ఎస్ ఏర్పాట్లు

ఈ దఫా బీఆర్ఎస్ నుంచి కూడా బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గులాబీ పార్టీ నుంచి అభ్యర్థిని ప్రకటించడంతో పాటు గట్టి పోటీ ఇచ్చే విధంగా ప్రచారం కూడా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలో అభ్యర్థిని బరిలో దించలేదు. మద్దతు మాత్రమే ప్రకటించారు. ఈ దఫా నేరుగా నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో పరిచయం ఉన్న వ్యక్తిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నట్లు పార్టీ నేతల సమాచారం బట్టి తెలుస్తోంది. ఈ పార్టీ టికెట్ కోసం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన డాక్టర్ బీఎన్ రావు ప్రయత్నాలు చేస్తున్నారు. కరీంనగర్‌కు చెందిన ఆయన వివిధ సేవా కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు నిరుద్యోగుల కోసం పోటీ పరీక్షల్లో శిక్షణ అందించేందుకు మెటీరియల్‌ను కూడా అందిస్తున్నారు.

కరీంనగర్ నేతలవైపే మొగ్గు

ఉమ్మడి నిజామాబాద్ పోటీకి జిల్లా తరఫున కూడా ఈదఫా కొంత మంది ప్రయత్నాలు చేస్తున్నా.. ఎక్కువగా కరీంనగర్ నేతలవైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్‌గా పనిచేసిన సర్దార్ రవీందర్‌సింగ్ కూడా ఈ దఫా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో కూడా పోటీకి సిద్ధమై తర్వాత వైదొలిగారు. ఈ దఫా పోటీ కోసం అన్ని ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జిల్లాకు చెందిన రాజారాం యాదవ్ ఈ దఫా పార్టీ తరఫున పోటీచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కీలక బీసీ నేతగా బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న ఆయన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా ఈ దఫా బరిలోకి అభ్యర్థిని దించేందుకు నేతలు సిద్ధమవుతున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం పోటీ ఎక్కువగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. టీచర్ ఎమ్మెల్సీలో మాత్రం అంతగా కనబడటం లేదు. టీచర్ సంఘాలు బలంగా ఉన్న వారే ప్రతీసారి గెలుస్తున్నారు.

జిల్లాలో రెండో రోజూ కొనసాగిన గ్రామసభలు

- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసాకు భారీగా దరఖాస్తులు
- పలుచోట్ల జాబితాలో పేర్లు లేవని అధికారులను నిలదీసిన ప్రజలు

నిజామాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ఎన్నో సార్లు దరఖాస్తులు చేశాం. మండల స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి దరఖాస్తులు ఇచ్చాం. ఇప్పటికీ తమకు కార్డులు రాలేదు. ఇళ్లు మంజూరు కాలేదు. ప్రస్తుతం వచ్చిన జాబితాలో తమ పేర్లు లేవు. ఎన్నిసార్లు చేసినా మంజూరు కావడం లేదు. ఇంకా ఎన్నిసార్లు చేస్తే తమకు కార్డులు, ఇళ్లను మంజూరు చేస్తారు' అంటూ గ్రామసభల్లో, వార్డు సభల్లో అధికారులకు నిలదీశారు. జాబితాలో అనర్హులకు అన్ని ఉన్న వారికి చోటు ఇచ్చి తమకు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో అధికారులు ప్రజలకు సర్దిచెబుతూ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులైన వారికి అందజేస్తామని హామీ ఇస్తున్నారు. కొన్నిచోట్ల పోలీసు బందోబస్తు మధ్య సభలను పూర్తి చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో మిగతా గ్రామాలు, మున్సిపల్ వార్డులలో పూర్తి చేసే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో బుధవారం 159 గ్రామ పంచాయతీలు, 40 మున్సిపాలిటీ వార్డుల్లో ఈ సమావేశాలను నిర్వ హించారు. జిల్లాలో రెండో రోజు కూడా గ్రామసభలు, వార్డు సభల్లో ప్రజల నుంచి ఎక్కువగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసాపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. గ్రామసభలు, వార్డు సభల్లో ఎక్కువగా రేషన్ కార్డులపైనే అధికారులను నిలదీశారు. జిల్లాలో గ్రామసభల సందర్భంగా పలు మండలాల పరిధిలో జరిగిన సమావేశాల్లో అధికారులను నిలదీశారు. మోస్రా మండలం చింతకుంటలో జరిగిన గ్రామసభల్లో రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా అరులైన వారికి రాలేదని అధికారులను నిలదీశారు. చందూర్ మండలం లక్మాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు ఇవ్వలేదని, ఉపాధి హామీ డబ్బులు రాలేదని, ఆహారభద్రత కార్డులు ఎన్నిసార్లు దరఖాస్తులు చేసిన ఇవ్వలేదని వారు అధికారులను నిలదీశారు. కోటగిరి మండల కేంద్రంలో జరిగిన గ్రామసభల్లోనూ అధికారులను ప్రశ్నించారు. సిరికొండ మండలంలో జరిగిన గ్రామసభల్లో ఆత్మీయ భరోసా అర్హులైన వారికి రాలేదని భూములు ఉన్న వారినే ఎంపిక చేశారని అధికారులకు ఫిర్యాదు చేశారు. 20ఏళ్ల క్రితం పట్టాలు ఇచ్చిన భూములను చూపెట్టడం లేదని తమకు వాటిని అందించాలని అధికారులను కోరారు. మోర్తాడ్ మండలం వడ్యాల్‌లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై అధికారులను నిలదీశారు. అర్హులైన వారికి ఇవ్వలేదని ఆరోపించారు. పోలీసుల మధ్య గ్రామసభలు నిర్వహించడం ఏమిటని తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆ గ్రామప్రజలు కోరారు. వీటితో పాటు మరికొన్ని గ్రామసభల్లో అధికారులను నిలదీయడంతో సర్దిచెప్పారు.



సిరికొండలో అధికారులను నిలదీస్తున్న దరఖాస్తుదారులు



ఉప్లూర్ గ్రామ సభలో కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదం

ఆత్మీయ భరోసా రాలేదు..

: కొండల్వాడి దత్తు, కోటగిరి



నేను ఉపాధి హామీ కూలీగానే కాకుండా వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాను. మాకు ఒక గుంట భూమి కూడా లేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో నా పేరు రాలేదు. అధికారులు పట్టించుకొని ఆత్మీయ భరోసాను వర్తింపజేయాలి

ఇల్లు లేదు.. జాబితాలో పేరు లేదు..

: కల్పన, వీక్లీమార్కెట్



ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేశాం. ఇళ్ల జాబితాలో పేరు లేదు. కిరాయి ఉంటున్నాం. ఇళ్ల స్థలాలు కూడా లేవు. కూరగాయలను అమ్ముతూ జీవనం సాగిస్తున్నాం. అధికారులు పరిశీలించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలి.

రేషన్ కార్డులో కొత్తవారిని చేర్చుకోవాలి..

: రాము, పోచమ్మగల్లి



రేషన్ కార్డులో కొత్త వారిని నమోదు చేయడం లేదు. పెళ్లై పదేళ్లు దాటింది. భార్యతో పాటు పిల్లల పేర్లు నమోదు కావడం లేదు. కొత్త జాబితాలోనూ పేర్లు రాలేదు. పలు దఫాలు దరఖాస్తులు చేసినా పట్టించుకోలేదు. పేర్లు జత చేసేందుకు అవకాశం ఇవ్వాలి.



అంక్సాపూర్ జాతీయ రహదారి నుంచి కుకునూర్ గ్రామసమీపంలో ప్రమాదకరంగా ఉన్న మలుపు

'మృత్యు' మలుపులు!

- ప్రమాదాలకు నిలయంగా రహదారులు
- తరచూ రోడ్డు ప్రమాదాలు
- మృత్యువాత పడుతున్న వాహనదారులు
- వేల్పూర్ మండలంలో కానరాని సూచిక బోర్డులు

5

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- కళాశాలల నిర్వహణ భారంగా మారింది
- భవనాల అద్దె, సిబ్బంది జీతాలు చెల్లించలేని పరిస్థితి
- టీయూ వీసీకి వినతిపత్రం అందజేసిన ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు

5

ప్రారంభమైన జేఈఈ సెషన్-1 పరీక్షలు



● పరీక్ష కేంద్రం గేటు వద్ద అభ్యర్థులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ సెషన్-1 పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు షిఫ్ట్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు షిఫ్ట్-2 పరీక్షలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలోగల ఏవీ ఎంటర్ ప్రైజెస్, ఆర్మూర్ క్షత్రియ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఎన్‌టీఏ సిటీ కో ఆర్డినేటర్ భాస్కర్ మెరిగ తెలిపారు. గురు, శుక్రవారాల్లో పరీక్షలు జరగనున్నాయి. కాగా, రైల్వేగేట్ పడటంతో కొంతమంది అభ్యర్థులు పరీక్ష కేంద్రం వద్దకు ఆలస్యంగా వచ్చారు. దీంతో నిర్వాహకులు పరీక్షకు అనుమతించలేదు. దీంతో తీవ్ర నిరాశతో అభ్యర్థులు వెనుదిరిగారు. ఏవీ ఎంటర్ ప్రైజెస్ అడ్రస్ సరిగా లేనందువల్ల తికమకపడినట్లు అభ్యర్థుల తల్లిదండ్రులు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. చేసేది ఏమీలేక పరీక్ష కేంద్రం నుంచి అభ్యర్థులు వెనుదిరిగారు. తొలిరోజు రెండు సెషన్‌లలో రెండు పరీక్ష కేంద్రాల్లో కలిపి మొత్తం 500 మంది విద్యార్థులకు గాను 479 మంది హాజరుకాగా 21 మంది గైర్హాజరయ్యారు.



ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించక వెనుదిరుగుతున్న అభ్యర్థులు

బోధన్‌లో 101 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు మేడపాటి ప్రకాష్

బోధన్‌రూరల్,జనవరి22(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో గణతంత్ర దినోత్సవంద సందర్భంగా 101 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణలో అతిపెద్ద 101అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. 101అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టిన ఏకచక్ర సేవాసమితి అధ్యక్షులు అంకు మహేష్ బృందాన్ని అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు వాసు, అరవింద్, సింధి విజయ్ తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రెంజల్,జనవరి22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోర్గాం గ్రామం నుండి తాడ్‌బిలోలి వైపు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సాయన్న తెలిపారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ బోర్గాం నుండి తాడ్‌బిలోలి వైపు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పరిశీలించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెంజల్ పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు తెలియజేశామని అన్నారు.

మోహన్ భగవత్‌పై చర్యలు తీసుకోవాలి

భీమ్‌గల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): రామ మందిర ప్రతిష్ఠాపన రోజున దేశానికినిజమైన స్వాతంత్ర్యం లభించిందని వ్యాఖ్యలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను అవమానిస్తూ దేశ సార్వభౌమాత్యాన్ని దెబ్బతీసిన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు రహమాన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై మహేష్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యాలు మత అసహనాన్ని ప్రొత్సహిస్తాయని, దీంతో దేశంలో మతవిద్వేషాలు చెలరేగుతాయని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థి నాయ కులు విజయ్, వెంకి, రుచితకుమార్, బార్గవ్‌రాజ్, తిరుమల, వరుణ్, నిశాంత, తదితరులు ఉన్నారు.

నేడు డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

డొంకేశ్వర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం 5గంటలకు ప్రారంభమవుతుందని, విద్యార్థులు 22రకాల నాటికలను ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పచ్చలనడ్కుడలో చెక్కును అందజేస్తున్న ఎంపీ అర్వింద్ ఫౌండేషన్ సభ్యులు

వేల్పూర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామానికి చెందిన బీజేపీ బూత్ లెవల్ కమిటీ సభ్యుడు నిమ్మల పెద్దన్నకు ఎంపీ అర్వింద్ ఫౌండేషన్ ద్వారా రూ.50వేల ఆర్థిక సహాయం చెక్కును బుధవారం ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు. నిమ్మల పెద్దన్న తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో ఎంపీ సొంత నిధులను ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం పట్ల గర్వించదగ్గ విషయ మని స్థానిక బీజేపీ నాయకులు అన్నారు. ఈ ఆర్థిక సహాయం అందించడంలో సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులను అందించిన అర్వింద్‌కు బీజేపీ నాయకులు, బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్కన్నగారి మోహన్, రమేష్ రెడ్డి, దురాజ్ రవి, బాలకిషన్, తదితరులు ఉన్నారు.

బోధన్‌రూరల్: బీజేపీ పార్టీ కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటుందని, ఆపద కాలంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఫౌండేషన్ ఆదుకుంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, అమ్దాపూర్ సిర్ప సుదర్శన్ అన్నారు. బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామానికి బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు కట్‌పల్లి జయరాం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందారన్నారు. మండలంలోని లంగ్డాపూర్ గ్రామానికి చెందిన పార్టీ బూత్ అధ్యక్షుడు, యువ నాయకులు సుంకరి అనిల్ మృతి చెందారన్నారు. కల్దుర్కి గ్రామ బీజేపీ కార్యకర్త వడ్ల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాల సభ్యులు ఎంపీ అరవింద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మనోహర్, మాజీ ఎంపీటీసీ రాజన్న, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు జీలకరి ప్రవీణ్, శివకుమార్ అప్ప, బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్, వీరభద్ర, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షులు బునాది నవీన్‌కు బుధవారం 30వేల రూపాయల చెక్కును అందజేశారు. బునాది నవీన్ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా సంబంధిత చెక్కును తన పీఏ నారాయణ ద్వారా జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సరిన్, వంశీ మోహన్, ఆనంద్, రాజేందర్ గౌడ్, రాజశేఖర్, నాగభూషణ్, ప్రవీణ్ తదితరులున్నారు.

ఇసుక టిప్పర్, బొలేరో వాహనాల పట్టివేత

కోటగిరి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలో మంజీర నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్, బొలేరో వాహనాలను బుధవారం తెల్లవారు జామున ఎస్సై సందీప్ పట్టుకున్నారు. పోతంగల్ మండలంలోని జల్లాపల్లి గ్రామంలో ఇసుకను అక్రమంగా డంప్ చేసి టిప్పర్‌లో నింపి తరలిస్తుండగా లింగాపూర్ సమీపంలో వాహనాన్ని పట్టుకున్నారు. హంగర్గ గ్రామం నుంచి కోటగిరి వైపు బొలేరో వాహనంలో ఇసుకను తరలిస్తుండగా పోతంగల్ చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని పట్టుకున్నారు. రెండు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

పర్యావరణ పరిరక్షణపై శిక్షణ

ముప్కాల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): గత నవంబర్, డిసెంబర్ నెలలో సీజీఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వారు మండలానికి ఒక పాఠశాలను ఎంపిక చేసుకొని రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్లో మూడు రోజుల శిక్షణ ఇవ్వబడుతుందని ఎంఈవో జక్కుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజర్ల పాఠశాల ఎంపిక చేసి పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో సీజేఆర్ ప్రోగ్రాం ఇన్‌చార్జీ నగేష్, జిల్లా ఇన్‌చార్జీ శంకర్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి: ఆర్మూర్ ఎమ్మెల్యే



దేగాం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



బోధన్ ప్రజాపాలన వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్



దూపల్లి గ్రామసభలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజీద్ హుస్సేన్

ఆర్మూర్‌రూరల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలూర్ మండలం దేగాం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ నిజమైన పేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందినప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు గుర్తింపు వస్తుందన్నారు. భూమి, డబ్బులు ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందజేస్తే అసలైన అర్హులు నష్టపోతారన్నారు. అధికారులు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, కార్యదర్శి శ్రీనివాస్, పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని 11, 16 తదితర వార్డులలో ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందుతాయన్నారు. అర్హులైన లబ్ధిదారులు తమ పేర్లు రాలేదని ఆందోళనకు గురి కావద్దన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్లు రాని అర్హులైన లబ్ధిదారులు తిరిగి ప్రజాపాలన వార్డు సభల్లో దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా పరిశీలించి లబ్ధి చేకూరేలా చర్యలు చేపడతామన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు సభలో దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తు స్వీకరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తోకల గంగారెడ్డి,మెప్మా అధికారి శ్రీనివాస్‌లతో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బోధన్ మండలంలోని బెల్లాల్ తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపీవో మధుకర్, సంబంధిత శాఖ అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రుద్రూర్: రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్, చిక్కడ్‌పల్లి, రాయకూర్ గ్రామాలల్లో బుధవారం గ్రామసభను నిర్వహించారు. కాగా సులేమాన్ నగర్‌లో గ్రామసభ రసభాసాగా కొనసాగింది. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలపై అర్హులైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. రేషన్ కార్డు పథకానికి 350 మంది దరఖాస్తులు చేసుకోగా, 96 మంది పేర్లు జాబితాలో వచ్చాయని, అవి కూడా అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు రావడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అనంతరం ఏసీపి శ్రీనివాస్ అక్కడికి చేరుకొని అధికారులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తారాబాయి మాట్లాడుతూ.. ఈ నాలుగు పథకాల సంబంధించిన జాబితాలో పేర్లు రాని వారు నిరాశ చెందవద్దని, ఈ పథకాలకు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేందర్ నాయక్, ఎంపీడీఓ సురేష్ బాబు, ఏపీవో రాజేశ్వర్, మాజీ సర్పంచ్ షేక్ ఖాదర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

మోస్రా: చందూర్ మండలంలోని లక్ష్మాపూర్, మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో బుధవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో గ్రామస్థులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొందికి ఉపాధి కూలీ డబ్బులు రాలేవంటూ మరికొందరికి రేషన్‌కార్డులు లేవంటూ ప్రశ్నించారు. అదే విధంగా రైతు భరోసా విషయంలో తప్పులు ఉన్నాయి. ఒకరి పేరుకు బదులు మరొకరి పేరు వచ్చిందని ఆరోపించారు. అదే విధంగా లక్ష్మాపూర్ గ్రామంలో రెండు పడకల గదుల ఇళ్ల కాలనీకి నీళ్లు రాక ఇబ్బంది అవుతుందని సమస్య పరిష్కారం చేయాలని అధికారులను కోరారు.తహసీల్దార్ మాట్లాడుతూ ఎవరికి అన్యాయం జరగదని, ప్రజాపాలన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందూర్ తహసీల్దార్ శాంత, ప్రత్యేక అధికారి రమేష్ రాథోడ్, ఎంపీడీఓ, ఎంపీవోలు, కార్యదర్శులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌రూరల్: అర్హత ఉండి సంక్షేమ పథకాలలో పేర్లు రాని వారు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులందరికి సంక్షేమ పథకాలు చేకూరేలా చూస్తామని ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని బడాభీమ్‌గల్, ఎంజీతాండా, మెండోర, బాచన్‌పల్లి, పిప్రి, సికింద్రాపూర్, రూప్లతాండా, కారేపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. గ్రామసభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళ జాబితా, రేషన్ కార్డుల జాబితా గ్రామసభలో ప్రజల సమక్షంలో అధికారులు చదివి వినిపించారు. ఇంక ఎవరైన అర్హత ఉండి రాకపోతే దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపీడీవో సూచించారు. ఈ గ్రామసభలో మండల ప్రత్యేక అధికారులు తహసీల్దార్ షబ్బీర్, ఎంపీవో జావేద్‌అలీ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మెండోర: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ పథకాలు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు, తహసీల్దార్ సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో కోడిచర్ల, వెల్కటూర్, దూదిగాం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ వేణుగోపాల్‌చారి, ప్రజాప్రతినిదులు రవిగౌడ్, వరిగడ్డి రవి, శ్రీనివాస్, దేవేందర్, నరేందర్, సురేందర్, రంజిత్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రజలకే అందించాలని - అర్గుల్‌లో జరిగిన గ్రామసభలో అధికారుల దృష్టికి గ్రామస్థులు తీసుకువెళ్లారు. బుధవారం మండలంలోని లక్ష్మాపూర్, అరుగుల్, నారాయణపేట్, కలిగోట్, చింతలూర్, కేశ్‌పల్లి, పడకల్, కొలిప్యాక్ గ్రామాలలో గ్రామసభలు జరిగాయి. లక్ష్మాపూర్‌లో జరిగిన గ్రామసభలో మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ ఎం.సాయిరెడ్డి హాజరయ్యారు. ఈ గ్రామసభలో మాజీ సర్పంచ్‌లు గోర్త పద్మరాజేందర్, మాజీఎంపీటీసీ జైడి అనిత చిన్నారెడ్డి, కైలాస్ నాయక్, మండల ప్రత్యేక అధికారి ప్రవీన్, ఎంపీడీవో సతీష్‌కుమార్, తహసీల్దార్ కిరణ్మాయి, ఎంపీవో యుసుఫ్‌ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని ధర్మారం, కమలాపూర్, మోకన్‌పల్లి, కోస్లీ, మద్దెపల్లి, మహంతం, నాగేపూర్, మట్టయ్య ఫారం, మిట్టాపూర్, నాళేశ్వర్‌లలో ఈ గ్రామసభలు నిర్వహించారు. మహంతం, మోకన్‌పల్లి గ్రామాలలో జరిగిన గ్రామసభలలో పలువురు తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా చెల్లించాలని, ఇందిరమ్మ ఇళ్లు అందించాలని, రైతు భరోసా వంటి పథకాలు వర్తింపజేయాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. మోకన్‌పల్లిలో రైతు భరోసా చెల్లించే జాబితాలో గుట్ట భూములు సైతం ఉన్నాయని పలువురు ఆరోపించారు. మహంతంలో జరిగిన గ్రామసభలో నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ హజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ తదితరులున్నారు.

వేల్పూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలలో ప్రభుత్వ పథకాలను నిజమైన అర్హులకు అందేలా చూడాలని బుధవారం ప్రత్యేక అధికారిణి భారతి, ఎంపీడీవో బాలకిషన్, తహసీల్దార్ సంతోష్‌లు గ్రామస్థాయి అధికారులకు సూచించారు. ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ కోసం ఆయా గ్రామసభల్లో దరఖాస్తులు పెద్దఎత్తున చేసుకున్నారు. రామన్నపేట్ గ్రామం గతంలో దరఖాస్తు చేసుకున్న తమకు రేషన్‌కార్డుల మంజూరు లిస్టులో తమ పేర్లు లేవని అధికారులతో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆయామండలాల అధికారులు ఏవో,ఎంపీవో,కార్యదర్శులు పాల్గొన్నారు.

రెంజల్: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. మండలంలోని దూపల్లి, కళ్యాపూర్, కందకుర్తి, కిసాన్ తండా గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. దూపల్లి గ్రామసభలకు ముఖ్య అతిథిగా హజరైన మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పంచాయతీ అధికారులకు సూచించారు. భూమి లేని పేదలు, పింఛన్ లేని కుటుంబాలను గుర్తించి వాళ్లకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులపై ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్, సూపరిండెంట్ శ్రీనివాస్, ఆర్‌ఐ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు సీహెచ్ రాములు, సాయిరెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పలు వార్డు లలో బుధవారం వార్డు సభలను నిర్వహించారు. 2,7, 13, 17, 19, 20, 24, 26, 32, 33 వార్డులలో మున్సిపల్ అధికారులు వార్డుసభలను నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.గతంలో లబ్ధిదారులు పలు సార్లు కార్యాలయాల చుట్టు తిరుగుతూ దర ఖాస్తులు అందజేశారని విసుకు చెందారని ప్రస్తుత ప్రభుత్వం కాల యాపన చేయకూడదని అన్నారు.

కమ్మర్‌పల్లి: రాష్ట్రప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజాపాలన గ్రామసభలో రెండోరోజు ఆదేతీరు రిపీట్ అయింది. మండలంలోని ఉప్లూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో అటునాయకుల మధ్యవాదోపవాదాలు అధికారులను లబ్ధిదారుల నిలదీతల రసబసాగా మారింది. బుధవారం మండలంలోని ఉదయం ఉప్లూర్, హసాకొత్తూర్, ఇనాయత్‌నగర్, మధ్యాహ్నం ఆర్‌ఆర్ నగర్, బషీరాబాద్, డిసి తాండా గ్రామాల్లో రెండో రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపథకాలపై గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో మార్కెట్ కమిటి ఛైర్మన్, పాలెపు నర్సయ్య, సొసైటి ఛైర్మన్ దేవేందర్, బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు బుదవారం రసాభాసగా కొనసాగాయి. ఎడపల్లి మండలంలోని వడ్డాపల్లి, ఠాణాకలాన్, బ్రాహ్మణ్‌పల్లి, దుబ్బతాండా, బాపు నగర్, జానకంపేట గ్రామాలలో గ్రామసభలు కొనసాగాయి. వడ్డాపల్లి గ్రామంలో ఆత్మీయ భరోసా జాబితాలో భూములు ఉన్నవారి పేర్లు వచ్చాయని, ఉపాధి పనికి రానివార్ల పేర్లు పనికి వచ్చినట్లు చేసి వారి పేర్లు వచ్చే విధంగా చేశారని గ్రామస్థులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శంకర్, మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్, సహాయ వ్యవసాయ అదికారులు జ్యోతి, శ్రీహరి, సూపర్ ఇండెంట్ సుమలత, సీనియర్ అసిస్టెంట్ ఆలియా బేగం ఉన్నారు.

ముప్కాల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలో బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామపంచాయతీలో బుధవారం ఉదయం నిర్వహించిన గ్రామసభలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ళ జాబితాను చదువుతుండగా అసలైన లబ్ధిదారులకు ఇళ్లు రాకుండా మా పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్; ఎంపీవో గంగామోహన్, రేణుకదేవి, తదితరులు పాల్గొన్నారు.

పసుపు క్వింటాలుకు రూ.15వేలు ధర నిర్ణయించే విధంగా చూడాలి

జక్రాన్‌పల్లి, జనవరి22(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వంపై జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి ఒత్తిడి తెచ్చి పసుపుకు క్వింటాలుకు రూ.15వేల ధర నిర్ణయించే విధంగా చూడాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం జక్రాన్‌పల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు రైతులకు క్వింటాలుకు రూ.15వేల మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు దశబ్దాల పోరాట ఫలితంగా పసుపుబోర్డు సాధించడం జరిగిందన్నారు. ఈ పసుపుబోర్డు సాధన ఉద్యమంలో రైతు నాయకుడు ముత్యాల మనోహర్‌రెడ్డి పాదరక్షలు ధరించకుండానే తిరుపతి వరకు పాదయాత్ర నిర్వహించడమే గాకుండా 12ఏళ్లు ఎప్పుడు పాదరక్షలు వేసుకోలేదని, అనేక రూపాల్లో ఉద్యమాలు జరిగాయని, స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ప్రతీ సంవత్సరం వ్యాపార సిండికేట్ కృత్రిమంగా ధరలు తగ్గిస్తుందని అనేక ఆందోళన కార్యక్రమాలు చేసిన వ్యాపారుల్లో మార్పు రావడంలేదని అన్నారు. సాంగ్లీ మార్కెట్‌తో పోలిస్తే నిజామాబాద్ మార్కెట్‌లో క్వింటాలుకు రూ.4వేల ధరతక్కువ పలుకుతుందన్నారు.ఈమాయ వ్యాపారులదేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి ఒత్తిడి తెచ్చి పసుపు క్వింటాలుకు రూ.15వేల మద్దతు ధర నిర్ణయించే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపుకు క్వింటాలుకు రూ.1000 బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.పసుపుబోర్డు సాధన కొరకు జరిగిన ఉద్యమంలో ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో మహిళ రైతులపై, రైతు నాయకులపై కేసులు నమోదైన నేటికి కోర్టుల చుట్టు తిరుగుతున్నా రన్నారు. ఇప్పటికైనా మహిళ రైతులపై, రైతులపై కేసులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి దేవరాం,టీయూసీఐ జిల్లాఅధ్యక్షుడు ఎం.ముత్తెన్నలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.ప్రభాకర్

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

రుద్రూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఉద్యమాల సారథి సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ప్రజలకు కోరారు. బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలో ఈ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ.. జనవరి 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు మహాసభలు జరుగుతాయని అన్నారు. జనవరి 25న మధ్యాహ్నం రెండు గంటలకు ఐబీ నుంచి ప్రజా ప్రదర్శన, భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం పీఎస్‌ఆర్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మహాసభలకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, వీరయ్య, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజ్‌లు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, సభ్యులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు లక్ష్మణ్, భీమయ్య, నాయకులు కిషన్, నరేష్, సాధిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు'

వేల్పూర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మండల కాంగ్రెస్ నాయకులకు లేదని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జైడి నాగాధర్‌రెడ్డి మాట్లాడారు. తమ స్థాయిని మరిచి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేసినట్టు మండలంలోని 18గ్రామాల్లో ఎక్కడైనా చూపిస్తారా అన్ని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. 18గ్రామాల్లో ఈ విషయమై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, మీరు కూడా సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేను రాజీనామా చేయాలని, క్షమాపణ చెప్పాలంటు విమర్శించడం మీ స్థాయికి సరిపోదని ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులే ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేగుల్ల రాముల, సామ మహిపాల్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రతాప్, నాయకులు రాము, దాసు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి, జనవరి 23: (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి మండలకేంద్రానికి చెందిన కౌడ (డిస్కో ఛాయిస్ టేలర్) నర్సయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులును బుధవారం బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సనీల్ కుమార్ పరామర్శించి సంతాపం ప్రకటించారు. అలాగే మండలంలోని హసాకొత్తూర్ గ్రామానికి చెందిన కిషన్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా బాధితుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మృతులకు నివాళులర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నర్సయ్య, మండలపార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, జిల్లా మైనార్టీ నాయకుడు అబ్దుల్ రఫీ, గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మ ప్రసాద్, రేవతి గంగాధర్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాల రామాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

నవీపేట,జనవరి22(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నంలో బుధవారం స్థానిక బాల రామాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వీడీసీ పాల్గొన్నారు.

వార్డు సభల్లో అల్పాహారం అందజేత

బోధన్‌రూరల్,జనవరి22(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రాకాసిపేట 12వ వార్డులో ప్రజల కోసం అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రజాపాలన వార్డుసభలో భాగంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉదయం పూట ప్రజలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ 12వ వార్డు ఇన్‌చార్జి పెరిక రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజల కోసం అల్పాహారాన్ని అందజేశారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



ఆర్మూర్‌లో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్

పెర్కిట్, జనవరి22(ఆంధ్రజ్యోతి): జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ రోడ్డు ప్రమాదాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. అదే విధంగా పలు భద్రత విషయాల గురించి చర్చించారు.ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ,ఆర్టీసీ సిబ్బంది,సెప్టీవార్డెన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ నూతన క్యాలెండర్ పంపిణీ

వేల్పూర్, జనవరి22(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండలం పడిగెల ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ వేల్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పీఆర్టీయూ నూతన సంవత్సర 2025క్యాలెండర్‌ను పంపిణీ చేశారు.ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పీఆర్‌టీయు వేల్పూర్ మండలశాఖ అధ్యక్షప్రధానకార్యదర్శులు బోడదేవనందం,వెంకట నర్సింహరావులు ప్రధానోపాధ్యాయుడు రాంచందర్, ఉపాధ్యాయులకు నూతన క్యాలెండర్‌ను అందజేశారు.ఈకార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెంట జలందర్, సీహెచ్.కాంతయ్య, రాష్ట్రఉపాధ్యక్షుడు రాంచందర్, రాకేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ముప్కాల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్‌లను ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తామని లయన్స్‌క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా కార్యదర్శి దినేష్‌పటేల్, చాకులింగం, కొమ్ముల నర్సయ్య, అరుణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు దొన్కల్ విద్యార్థులు

మోర్తాడ్, జనవరి22(ఆంధ్రజ్యోతి):మండలంలోని దొన్కల్‌లో సరస్వతి విద్యానికేతన్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ నగేష్‌తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బి.విహార్,స్లెనిన్ వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

ముప్కాల్: విశ్వం ఎడ్యుకేషన్ ల్యాబ్ వారి ఆధ్వర్యం లో జోనల్‌లెవల్ అబాకస్ పోటీలు నిర్వహించగా అందులో ముప్కాల్ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబర్చినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ కోటప్రవీన్ తెలి పా రు. వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో 7వ తరగతి హర్షవర్ధిణి, 2వ తరగతి దావ శృతిక్ అబాకస్‌లో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో జిల్లాస్థాయిలో పాల్గొ నున్నట్టు వారు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు నలంద విద్యార్థుల ఎంపిక

పెర్కిట్,జనవరి22(ఆంధ్రజ్యోతి):హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 9న డివిజన్‌స్థాయిలో నిర్వహించిన అబాకస్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన రాష్ట్రస్థాయికి ఎంపికైన నలంద విద్యార్థులకు ఆర్మూర్ పట్టణంలో ఎంఆర్‌గార్డెన్‌లో విశ్వంఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీహరి ప్రశంసా పత్రాలు, మెమోంటోలతో అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యా ర్థులు మహోన్నత్, ధనశ్రీ, అక్షర, అయుష్, రిషిక, శ్రీసాకేత్, శ్రద్ధలను తీర్చిదిద్దిన అధ్యాపకులు రాజశ్రీ, నిఖితలను పాఠశాలప్రిన్సిపాల్ సాగర్, కరస్పాండెంట్‌ప్రసాద్ అభినం దించారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచన సరికాదు

భీమ్‌గల్‌రూరల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ భీమ్‌గల్ శాఖ అధ్యక్షుడు జాన్‌విల్సన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని బెజ్జోర, ముచ్కూర్, పిప్రి, బాచన్‌పల్లి, పల్లికొండ గ్రామాల్లో పాఠశాలలో డెమో క్రటిక్ ఫెడరేషన్ గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ 61ఏళ్ల నుంచి 63ఏళ్లు పెంపు విషయం సరైంది కాదని, గత ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ 58 నుంచి 61ఏళ్లు పెంచడం ద్వారానే అనేక మంది నిరుద్యో గులకు అన్యాయం జరిగిందని, ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు హఫీజ్, రమేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


వేల్పూర్ పెద్దబ్రిడ్జి సమీపంలో మోతెకు వెళ్లే ప్రధాన రోడ్డుపై గల మూలమలుపు


అమీనాపూర్ శివారులో వేల్పూర్‌కు వెళ్లే ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు ఇలా..


పచ్చలనడ్కుడ బుడిగెడుచెరువు నీటి కాలువ బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

వామ్మో.. 'మృత్యు' మ(పి)లుపులు!

● వేల్పూర్ మండలంలో ప్రమాదాలకు కారణమవుతున్న మలుపులు ● ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులు ● పట్టించుకోని అధికారులు

మీరు ఎప్పుడైనా వేల్పూర్ మండల కేంద్రానికి వెళ్లారా? వెళ్లకుంటే మంచిదే.. కానీ ఒక వేళ ఏదైనా పనిమీద వెళ్ళాల్సి వస్తే జర జాగ్రత్త సుమా.. ఎందుకంటారా? ఈ మం డలంలోని పలు గ్రామాల ప్రధాన రోడ్ల మలుపులు అలాంటివి, ఇలాం టివి కాదు మరి.. మనం వాహనం నడిపేటప్పుడే ఏదో పర ధ్యానంలో ఉన్నామనుకో... మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మృత్యు మలుపుల వద్ద మన ప్రాణాలు ఇక ఖతమే.

వేల్పూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి)


జాన్కంపేట్ చెరువు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

ఈ విషయం ఎవరో చెప్పింది కాదు.. గతంలో మండలంలోని ప్రధాన మూలమలుపుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నెత్తురోడ్డిన వ్యక్తులే సజీవసాక్ష్యం.. వేల్పూర్ మండలం గ్రామాల మీదుగా వెళ్లే పలు రహదారులకు ఉన్న మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. లక్కోర క్రాస్ రోడ్డు నుంచి వేల్పూర్ వెళ్లే ప్రధాన రహదారికి సుమారు వంద మీటర్ల దూరంలో ఉన్న మలుపు సాయి బాబా ఆశ్రమ సమీపంలో నిజాంసాగర్ కెనాల్ వద్ద, శంఖరుని ఆలయ సమీపంలో, అలాగే వేల్పూర్ నుంచి పెద్దవాగు దాటిన వందల మీటర్ల దూరం ఉన్న మలుపు, మోతె గ్రామంలోని నెహ్రూ విగ్రహం సమీపంలోని నీళ్ళ ట్యాంకు వద్ద ఉన్న మూలమలుపులు వాహనచోదకులకు ప్రతీరోజు మృత్యుభయాన్ని పట్టిస్తున్నాయి. ఏ మూల మలుపు వద్ద ఎప్పుడేమి ప్రమాదం ముంచుకోస్తుందోనని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. గోవింద్‌పేట్ నుంచి జాన్కంపేట్ మీదుగా వెళ్ళే ప్రధాన రహదారిలో జాన్కంపేట్ చెరువు సమీపంలో మూలమలుపు పలుగు కింద రహదారిపై ఉన్న మూల మలుపు, అలాగే పచ్చలనడ్కుడ, చేంగల్ మధ్య బుడిగెడు చెరువు నీటి కాలువ వద్ద మలుపు, 63వ జాతీయ రహదారి నుంచి కుకునూర్ గ్రామానికి వచ్చే రహదారి గ్రామశివారులో ఉన్న మూలమలుపు సైతం అతి ప్రమాదకరంగా ఉంటూ ప్రయాణికులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో నెలలో కొన్నిసార్లు ప్రమాదం జరుగుతుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

కొన్ని మూలమలుపులకే సూచికబోర్డులు

మండల గ్రామాల్లోని ప్రధాన రహదారుల వెంబడి ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేయాల్సిన సూచికబోర్డులు కొన్ని మూల మలుపులకు మాత్రమే ఉండగా మిగతా మలుపులకు అధికారులు ఏర్పా టు చేయలేదు. ఎప్పుడు వందలాది వాహనాలు వెళ్తేంటే ఈ రహదారుల్లో ఉన్న పలు మూలమలుపుల వద్ద ఏలాంటి ప్రమాద సూచికబోర్డులు లేక పోవడంతో ఆ మలుపుల వద్ద వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తుండడం శోచనీయం. ఈ విషయంలో ఇకనైనా అధికారులు స్పందించి సాధ్యమైనంత వరకు మూలమలుపులను తొలగిస్తూ మలుపుల వద్ద లేని సూచికబోర్డులను ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

● రిగ్గు నర్సారెడ్డి, మోతె గ్రామస్థుడు



వేల్పూర్ మండలంలోని ఆయా గ్రామాల ప్రధాన రోడ్ల మూలమలుపుల వద్ద ప్రమాదాలు నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. అతిగా రోడ్డు ప్రమాదాలు జరిగే మూలమలుపులను తొలగించాలి. ప్రమాద సూచిక బోర్డులేని మూలమలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి.

ప్రజాపాలన గ్రామసభలు బోగస్

● బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి


వేల్పూర్ మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన గ్రామసభలు రెండు రోజులుగా కొనసాగుతున్న తీరును గమనిస్తుంటే ఈ గ్రామసభలు బోగస్ సభలుగా ఉన్నాయని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం వేల్పూర్‌లో తన నివాసంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఈ ప్రజాపాలన గ్రామసభల పేరిట ప్రజలను మోసం చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలప్పుడు ఆరు గ్యారంటీలు, 420 హామీలు వంద రోజుల్లో ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ఓట్లు వేయించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే దరఖాస్తుల పేరిట ప్రజలను మీసేవ, జిరాక్స్ సెంటర్‌లకు, మండల కార్యాలయాల చుట్టూ సంవత్సరం పాటు తిప్పుకుంటూ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదన్నారు. ఒకసారి మండల కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వమన్నారు, రెండవ సారి ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వమన్నారు, మూడో సారి ఇంటింటి సర్వేలో చెప్పామన్నారు, తీర ఏడాది గడిచగా మళ్లీ నాల్గవసారి గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వమనడం ఎంత వరకు సబబమని ప్రశ్నించారు. ఇంతకు ముందు ఇచ్చిన దరఖాస్తు లన్నీ ఎటు పోయాయని, ఎక్కడ పడే శారని ప్రశ్నించారు. సర్పంచ్, ఎంపీ టీసీల ఎన్నికలు వస్తున్నాయని ప్రజల ను మభ్యపెట్టేందుకే ఈ గ్రామసభల డ్రామా అన్నారు. ఈ ఎన్నికలు అయి పోయిన తర్వాత గ్రామసభల్లో ఇచ్చిన దరఖాస్తులను కూడా ఎక్కడా పడేస్తారా అని ప్రశ్నించారు. ఈ గ్రామసభలు పేరుకే పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ చెందిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అంటున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే ఇళ్లు, రేషన్‌కార్డులు వస్తాయని ఈ గ్రామ సభలు, అధికారుల సర్వే ఎందుకని ఆయన గుర్తు చేశారు. కోడలికి రూ.2500, అత్తకు రూ.4వేలు పింఛన్ ఏమైందని, తులం బంగారం ఏమైందని అధికారులను అడగాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, మోతె రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

గెలిపించిన ప్రజలనే మోసం చేస్తున్న ఎమ్మెల్యే

● బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి సునీల్‌కుమార్



మోర్తాడ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

మోర్తాడ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలనే వేముల ప్రశాంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్ కుమార్ ఆరోపించారు. బుధవారం మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రజా నిలయంలో సునీల్‌కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియో జకవర్గంలోని అన్ని మండలాల్లో కలిసి 246 కళ్యాణలక్ష్మీ చెక్కులు మంజూరై మూడు నెలలు గడుస్తుందని, మరో వా రం రోజుల్లో చెక్కుల గడువు ముగుస్తుందని అధికారులు ఎంత విన్నవిం చిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి చెక్కులు పంచకుండా లబ్ధిదారులను మోసం చేస్తున్నారని అన్నారు. అంతేగాక గత ప్రభుత్వంలో పెండింగ్‌లో పెట్టిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఈ ప్రజాప్రభుత్వం విడుదల చేస్తే ప్రజల కు ఇవ్వకుండా ఆపుతూ ఇబ్బందిపెడుతున్నారని, ఇప్పటికైనా వెంటనే చెక్కులను పంపిణీ చేయాలని సునీల్‌కుమార్ హెచ్చరించారు. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న వారు కనీసం రేషన్‌కార్డులు, పింఛన్‌లు ఇవ్వలేదని, కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాల తీయించిందని దుయ్యాబట్టారు. అంతేగాక గ్రామసభల్లో అధికారులను నిలదీయాలని తమ పార్టీ వారికి ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే రెండు పథకాలు అమలు చేసిందని, పదేళ్లలో పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల సమస్యను తీరుస్తుందని, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12వేల ఆర్థికసహాయం అందించే పథకాలు జనవరి 26 నుంచి అమలు బోతుందని సునీల్ కుమార్ అన్నారు. కళ్యాణలక్ష్మీ చెక్కులు రావాలంటే ఏడాది పాటు ఎదురు చూడాల్సి వచ్చేదని, మూడు నెలల్లోనే చెక్కులు మంజూరవుతు న్నాయని విమర్శించారు. వేముల ప్రశాంత్‌రెడ్డి ఇదే ప్రవర్తను కొనసాగిస్తే గ్రామాల్లో తిరగలేదని సునీల్‌కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల అధ్యక్షులు సుంకెట రవి, ముత్యాల రాములు, నర్సారెడ్డి, దేవారెడ్డి, ఎఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, జక్క రాజేశ్వర్, శివన్నోల్ల శివకుమార్, అనిల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్వాల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.


కారుపై పడిన చెట్టు

నగరంలో కారుపై పడిన చెట్టు

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని మున్సిపల్ కాంప్లెక్స్ రోడ్‌లో చెట్టు విరిగి కారుపై పడింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనంపై చెట్టు విరిగిపడటంతో కారు ధ్వంసమైంది. కారులో ఉన్న వారికి మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆ రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు. విరిగిన చెట్టును కట్టర్ సహాయంతో కట్ చేయించి అక్కడి నుంచి తొలగించారు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులను పలువురు అభినందించారు.


చెట్టును తొలగిస్తున్న దృశ్యం

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి


ఆర్మూర్‌లో రైతుబజార్ మడిగెలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆర్మూర్‌రూరల్, జనవరి22 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అంగడిబజార్‌లో నూతనంగా నిర్మించిన రైతు బజార్ మడిగెలను మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు, వ్యాపారులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆర్మూర్ అభి వృద్ధికి రాజకీయాలకు అతీతంగా తనతో కలిసి రావాలని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిస్వార్థంగా సేవలందించడానికే రాజకీయాల్లో రావాలని, రాజకీయాల్లో నిజాయితీగా సేవలందించినప్పుడే పేరు చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. పట్టణంలో గంజాయి, పేకాట లాంటి వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఆర్మూర్ ప ట్టణంలో ఇలాంటి చెడు పనులను సహించేదిలేదన్నారు. రాజ కీయాల్లో ఉన్న నాయకులు ప్రభుత్వ భూములు కబ్జా చేసిన, అక్రమించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ షేక్ మున్నా, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, సర్వసమాజ్ అధ్యక్షుడు సుమన్ పాల్గొన్నారు.

డీ-73 కెనాల్‌పై అక్రమ కట్టడం

● చోద్యం చూస్తున్న అధికారులు



వన్నెల్(కె) గ్రామంలో డీ-73 కెనాల్‌పై అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్లు

నందిపేట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వన్నెల్(కె) గ్రామ శివారులో ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరి 73 కెనాల్‌పై ఒక పార్టీకి చెందిన వ్యక్తి అక్రమంగా ఇళ్లను నిర్మిస్తున్నారు. కెనాల్ స్థలాన్ని కబ్జా చేసి రెండస్తుల భవంతి నిర్మాణం చేస్తున్నారు. గ్రామస్థులు అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసిన రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల అధి కారులు చోద్యం చూస్తున్నారు. ఈ పాటికే ఇళ్ల నిర్మాణం పూర్తి స్థాయికి వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. డీ 73 కెనాల్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా ఇళ్ళు నిర్మిస్తున్న యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు డి-73 కెనాల్‌ను కబ్జా చేసి సుమారు 50 నుంచి 60 ఇళ్ల నిర్మించినట్లు సమాచారం. గ్రామ పంచాయతీ కార్యాలయం సైతం డీ-73 కెనాల్‌పైనే నిర్మించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు కెనాల్‌ను, బౌండ్రీని సర్వేచేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గతంలోనే నోటీసులు ఇచ్చాం

● అఖిలేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వన్నెల్(కె)

నిజాంసాగర్ ప్రాజెక్టు డిస్ట్రీబ్యూటరీ 73 కెనాల్ పై అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్న కాటిపల్లి గంగారెడ్డి అనే వ్యక్తికి గతంలోనే నోటీసులు జారీ చేశాం. అయినప్పటికీ పనులు చేస్తున్నట్లు తమ నోటీసుకు వచ్చింది. సిబ్బందిని పంపి నిర్మాణం పనులు ఆపేశాం. అక్రమంగా ఇళ్లు నిర్మించరాదని హెచ్చరించాం. గ్రామంలో ఎవరైనా ఇళ్ళు నిర్మిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి తీసుకోవాలి.


వీసీకి వినతిపత్రం అందజేస్తున్న కళాశాలల యాజమాన్యాలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయండి

● టీయూ వీసీకి వినతిపత్రం అందజేసిన ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు

డిచ్‌పల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ప్రభు త్వం విడుద చేయని పక్షంలో కళాశాలల నిరవధిక బంద్ పాటిస్తామని టీయూ వీసీ ప్రొ.యాదగిరిరావుకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ప్రతినిధులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం మూడేళ్లుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయడం లేదని కళాశాలల నిర్వహణ భారంగా మారిందని యాజమన్యాలు వీసీ దగ్గర మొర పెట్టుకున్నారు. ఇప్పటికైన బకాయిలు విడుదల చేయాలని కానీ పక్షంలో కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని వీసీకి తెలిపారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమన్యాలు వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిన తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని, గత సంవత్సర కాలం నుంచి సిబ్బంది జీతలు చెల్లించలేని పరిస్థితి దాపురించిందన్నారు. కళాశాలల భవనాల అద్దె చెల్లించే పరిస్థితి లేకుండా తమ పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఈ విషయంలో తమకు న్యాయం జరగాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు వీసీని కోరారు. వీసీని కలిసిన వారిలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, మారయ్య గౌడ్, శంకర్, నరాల సుధాకర్, జైపాల్ రెడ్డి, బాలాజీ, గిరి, శ్రీనివాస్, సృజన్ రెడ్డి, ద్రుశ్యాంత్, రమన, శ్రీనివాస్‌రెడ్డి, మలేహ, శివాజీ, నవీన్, హరికృష్ణ, సాయిబాబా, పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు


నివాళులర్పిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాన్ని శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంస్థ సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్రాంత అధ్యాపకుడు దయానంద్ మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోస్ వ్యక్తి కాదని జైహింద్ అనే నినాదంతో ప్రజల్లో మమేకమై మరణంలేని శక్తి అని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో అగ్రగణ్యుడు అలుపెరగని ఓటమి ఎరుగని పోరాట యోధుడు నేతాజి అని అన్నారు. ఆజాద్ హిందూ ఫౌజ్ మిలటరీ సంస్థను స్థాపించి పోరాటం ద్వారానే స్వా తంత్ర్యాన్ని అందుకోగలమని భావించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడని అతిథిగా హాజరైన గురువారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌గౌడ్, సురేష్, ప్రవీణ్‌కుమార్, లింబాద్రి, బాబురావు, దయానంద్, భాస్కర్, శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన వార్డు సభలు

● నగర పాలక సంస్థ పరిధిలో 16 డివిజన్‌లలో వార్డు సభలు
● 43వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో నుడా మాజీ చైర్మన్ భార్య పేరు
● నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు


ఫ్రీడమ్ పార్కులో గుమిగూడిన దరఖాస్తుదారులు

సుభాష్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ పరిధిలో రెండో రోజు వార్డు సభలు కొనసాగాయి. వార్డు సభల్లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు బారులు తీరారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బుధవారం నగర పాలక సంస్థ పరిధిలో 16 డివిజన్‌లలో వార్డు సభలు జరిగాయి. 8, 13, 14, 18, 19, 24, 25, 35, 32, 36, 43, 44, 46 డివిజన్‌లలో వార్డు సభలు జరిగాయి. ఎనిమిది డివిజన్‌లలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వార్డు సభలు నిర్వహించగా మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరో ఎనిమిది డివిజన్‌లలో సభలు నిర్వహించారు. నగరంలో న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన వార్డు సభలో కొద్దిసేపు గలాట జరిగింది. 43వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్‌లో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి భార్య విశాలినిరెడ్డి పేరు ఉండటంతో బీజేపీ నాయకులు కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి విశాలిని రెడ్డి పేరు రావడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారుల తప్పిదం వద్ద వచ్చిందా లేదా కావాలని చేశారనేది విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై విశాలినిరెడ్డి స్పందిస్తూ ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్నప్పుడు ఉద్యమకారుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాలు కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకున్నానని అందువల్లే పేరు వచ్చిందని ఎవరి తప్పిదమో తేల్చాలని దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. నగరంలో ఇతర చోట్ల ప్రశాంతంగానే వార్డు సభలు జరిగాయి. 43వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేరు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ప్రతీ వార్డులో కాంగ్రెస్ నాయకులు, బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు దగ్గరుండి ప్రజలకు దరఖాస్తులపై సందేహాలను నివృత్తి చేశారు.


గంగాధర్‌ను సన్మానిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడుతా

సుభాష్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని విద్యుత్ సంఘం 327 ఐఎన్‌టీయూసీ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుదారి గంగాధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గోల్డెన్ జూబ్లీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. యూనియన్ కార్యాలయం నుంచి గోల్డెన్ జూబ్లీ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి బాణాసంచాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఆర్టిజన్‌లకు గ్రేడ్‌చేంజ్, ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. జిల్లాలో సబ్‌స్టేషన్ ఆపరేటర్ల కొరత చాలా ఉందని ఆపరేటర్ల నియామకం కొరకు రాష్ట్ర నాయకులతో మాట్లాడి సీఎండీ ద్వారా ఆపరేటర్ల కొరత తీర్చడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి అధ్యక్ష, కార్యదర్శులు వై.గోపాల్‌రావు, సంపత్‌రెడ్డి, మెహర్ బాబా, రాష్ట్ర నాయకులు పెంటయ్య, మనోహర్, సుధాకర్, రామ్మోహన్, అంజయ్య, మోయినొద్దీన్, మోహన్, యూనస్, అఫీస్, రాజేంద్రప్రసాద్, లక్ష్మీపతి, సల్లశ్రీనివాస్, చందర్, గంగాధర్, నాంపల్లి పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా షాపు నిర్వహించిన వ్యక్తికి జైలు

ఖిల్లా, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి వరకు నిబంధనలకు విరుద్ధంగా పాన్ షాపు తెరిచి ఉంచిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఒకవ టౌన్ ఎస్‌హెచ్‌వో బి.రఘుపతి తెలిపారు. ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సయ్యద్ మోసీన్ అనే వ్యక్తి తన పాన్ షాపును అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచాడు. ఆయనను అదుపులోకి తీసుకొని బుధవారం న్యాయస్థానం ముందు హాజరుపర్చగా వీరికి రెండు రోజుల జైలు శిక్ష కోర్టు విధించినట్లు తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి..

ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో బి.రఘుపతి తెలిపారు. నగరంలోని గాంధీచౌక్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా శంకర్, రాజేష్, సాహెబ్రావ్‌లు మద్యం తాగి వాహనం నడిపినట్లు గుర్తించారు. వీరిని బుధవారం కోర్టు ఎదుట హాజరుపర్చగా సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు.

అధిక భారాన్ని తగ్గించడానికి ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

● ట్రాన్స్‌కో డీఈ ఉత్తమ్ జాడే

సిరికొండ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రానున్న వేసవి కాలంలో విద్యుత్ అధిక భారాన్ని తగ్గించడానికి గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ ఉత్తమ్ జాడే తెలిపారు. సిరికొండ మండలంలో పలు గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ దూప్యాతాండాలో రెండు, పందిమడుగులో రెండు, తాట్‌పల్లిలో ఒకటి, న్యావనంది, రావుట్ల గ్రామాల్లో 100 కేవీఏ, 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సిరికొండ సెక్షన్‌లో ఓవర్‌లోడ్ ఉన్నచోట 8 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట ఏఈ చంద్రశేఖర్, లైన్ ఇన్స్‌పెక్టర్ బాలచంద్రం, రాములు, లైన్‌మెన్ ఆనంద్, వివిధ గ్రామాల్లో వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

విదేశాలలో ఉద్యోగ అవకాశం

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగులకు విదేశాలలో (ఫీజీ ఐలాండ్) ఉద్యోగాల కోసం ఈనెల 25న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిరన్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బీపీ మధుసూదన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ కింద ఒక రిజిస్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫీజీ ఐలాండ్‌లో నిర్మాణ, ఐటీ ఫీల్డ్ మరియు అకౌంట్స్ కొరకు ఖాళీలు ఉన్నాయని అభ్యర్థులు కనీసం సంబంధిత విద్య అర్హతతో పాటు అనుభవం, ఇంగ్లీష్, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగిన వారు 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సుగల వారు ఈనెల 25న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొనాలని అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ రిజ్యూమ్‌లను టామ్‌కామ్.రిజ్యూమ్.జీమెయిట్.కామ్‌కు పంపాలని ఇతర వివరాలకు 9440049861, 9440051452 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి

నిజామాబాద్ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని తద్వారా ఆరోగ్య సమస్యలను అధికమించ్చవచ్చని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి అధ్యక్షుడు నర్సింహాచార్యులు అన్నారు. బుధవారం స్థానిక గీతాభవన్‌లో ఉచిత బీపీ, షుగర్ టెస్ట్ పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లే రోగాలకు కారణమని వాటిని అధికమించడానికి ప్రతీరోజు వ్యాయామంతో పాటు మానసిక ప్రశాంతతకు ధ్యానం చేయాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: డీపీవో


మైలారం గ్రామసభలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్


ఇందల్వాయి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ధర్పల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని రేకులపల్లి, మైలారం, కేశారం, చల్లగిరిగె, దమ్మన్నపేట్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. మైలారం గ్రామంలో జరిగిన గ్రామసభలో డీపీవో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. జాబితాలో పేర్లు రాకపోతే తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో బాలకృష్ణ, తహసీల్దార్ మాలతి, వ్యవసాయ అధికారి వెంకటేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి తండా, స్టేషన్ తండా, పలు గ్రామాల్లో బుధ వారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిం చారు. జనవరి 26న ప్రారంభించనున్న కొత్త పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ఈ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంక్షేమ పథకాలను అమలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. లిస్ట్‌లో పేరు రానివారు ఆందోళన చెందవద్దని సంబంధిత ధృవపత్రాలతో మండల పరిషత్‌లో అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్‌గౌడ్, ఆర్ఐ మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల సాయేందర్, దైరి రవి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిరికొండ: ఇళ్ల పట్టాలు ఇచ్చి 20 ఏళ్లు గడిచినా స్థలాలు చూపించరేమిటని బుధవారం సిరికొండలో జరిగిన గ్రామసభలో లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. ఇళ్ల స్థలాల కోసం పట్టాలు ఇచ్చారు కానీ స్థలాలు చూపించకపోవడం ఏమిటని నిలదీశారు. తమకు ఇళ్ల స్థలాలు చూపించాలని లేదంటే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు పేర్లను చదివి వినిపించిన సమయంలో ఇందులో భూమి ఉన్నవారు కూడా ఉన్నారని వారిని తొలగించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి తారాచంద్ నాయక్, వ్యవసాయ అధికారి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు వినిల్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలి

ఖిల్లా,జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సమస్య నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని రెండో టౌన్ ఎస్సై యాసిన్ అరాఫత్ అన్నారు. బుధవారం బడాబజార్‌లో ట్రాఫిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాల వద్ద రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలను పార్క్ చేయరాదన్నారు. ఇలా రోడ్డుపై వాహనాలు పార్క్ చేయడం వల్ల ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు,వ్యాపారస్థులు భాగస్వాములు అయినప్పుడే నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని తెలిపారు.

డెంగీ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఇందల్వాయి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజలు డెంగీ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఎంటమోలజీ విభాగం బుధవారం సర్వే నిర్వహించింది. జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ కేసులు అధికంగా వచ్చిన గ్రామాల్లో సర్వే చేసి అందుకు గల కారణాలను విశ్లేషించడానికి రాష్ట్ర పరిశీలకులు సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీనివాసులు, సీనియర్ టెక్నీషియన్ హరిదాత్ ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి వివిధ సలహాలు సూచించారు. రక్త పూతల పరీక్షల గురించి ల్యాబ్ టెక్నీషియన్ అనితను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, రాజేందర్, ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు చెక్కుల పంపిణీ

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటామని ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్‌లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్‌స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33 మంది బూత్‌స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్‌లు, మండల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు ఆయన ప్రకటనను విడుదల చేశారు.

ఇందల్వాయి: నల్లవెల్లి గ్రామానికి చెందిన బూత్‌స్థాయి కార్యకర్త మోతె రాకేష్‌రెడ్డికి బీజేపీ కార్యకర్తల భరోసా పథకం కింద రూ.50వేల చెక్కును ఎంపీ అర్వింద్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. గతంలో బైక్ యాక్సిడెంట్‌లో ప్రమాదం జరిగిందన్నారు. ఎంపీ అర్వింద్ ప్రవేశపెట్టిన కార్యకర్తల భరోసా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు నాయుడు రాజన్న, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కన్నె చిన్ని, వినయ్ పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

సిరికొండ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు విభిన్న విషయాల పట్ల నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్ కోరారు. బుధవారం సిరికొండ గ్రామంలోని సత్యశోధక్ పాఠశాలలో జరిగిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు డైమండ్ జూబ్లీ ప్రత్యేక జాతీయ జంబోరి కొరకు క్యాంప్ క్రాఫ్ట్‌పైన ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి సాల్మన్ మాట్లాడుతూ క్యాంప్ క్రాఫ్ట్‌కు సంబంధించి తయారు చేసిన వాటిని బుధవారం ప్రదర్శించారు. పాఠశాల స్థాయి నుంచి క్రమ శిక్షణ నడవడిక సేవా సత్ప్రవర్తన గుణాన్ని పెంపొందింపజేస్తుందన్నారు. ఇంగ్లాండ్‌లో ప్రారంభించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ 1909లో మన దేశంలో స్థాపించారని అన్నారు. అంచెలంచెలుగా కార్యరూపం దాల్చి పరిమితి చెంది భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా 1950లో మారిందని 75 వసంతాల సంబరాలను పురస్కరించుకొని తమిళనాడులో జరిగే వజ్రోత్సవ వేడుకలకు సత్యశోధక్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వతాగా చేసిన ప్లాగ్‌పోల్, బెడ్‌రాక్, డబుల్‌కాట్, ఊయల, టవల్ స్టాండ్, బెడ్‌స్టాండ్, గ్లాస్ స్టాండ్, ట్రైపాడ్, క్లాత్‌వైర్ మొదలైనవాటిని వారి ప్రజ్ఞాపాటవాలకు అద్దం పట్టిందని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సయ్య, గైడ్ టీచర్ వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

ఇందల్వాయి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ ప్రధానాచార్యులు రమేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలకు ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతిలో బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు టీఎస్‌ఈఎంఆర్ఎస్.తెలంగాణ.జీవోవి.ఇన్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

పట్టభద్రుల ఎన్నికల్లో భారత చైతన్య యువజన పార్టీ పోటీ

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత చైతన్య యువజన పార్టీ పోటీ చేస్తుందని రాష్ట్ర పార్టీ ఇంచార్జి జయకుమార్ తెలిపారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ వ్యవస్థాపకుడు రాంచంద్రయాదవ్ ఆదేశాల మేరకు రాబోయే ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల పరిశీలన చేస్తున్నామన్నారు. భారత ప్రజాస్వామ్యంలో రాజకీయ పెనుమార్పు యువత రాజకీయాల్లోకి రావాలని వెనుకబడిన సామాజిక వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ప్రజలకు, మహిళలకు వ్యవసాయ రంగ దారులకు దక్కాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయడం లేదని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాయికృష్ణ యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా ప్రతినిధి శేఖర్, నిజామాబాద్ జిల్లా ఆర్‌సీఐ అధ్యక్షుడు న్యాయవాది బాల్‌రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

భక్తితో శివారాధన చేస్తే శివుడి అనుగ్రహం లభిస్తుంది


ప్రవచనం చేస్తున్న సనతుల మేఘరాజ్ శర్మ

నిజామాబాద్ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): శివుడిని ఆరాధన చేసే సమయంలో పద్మము పరిశుద్ధముగా భక్తి అనే తేనెతో నిండిఉన్నట్లే శివునిపై భక్తుడు పరిశుద్ధమైన భక్తితో ఆరాధిస్తే అనుగహం లభిస్తుందని ప్రముఖ ప్రవచకుడు బ్రహ్మశ్రీ సనతుల మేఘరాజ్ శర్మ అన్నారు. ఇందూరు భక్తబృందం ఆధ్వర్యంలో బుధవారం బస్వాగార్డెన్‌లో నిర్వహించిన శివపురాన ప్రవచనంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రవచనం చేస్తూ ఎవరి మనస్సు శివనామంతో పట్టుకొని ఉంటుందో పరమ శివుడు వారిపై తన ప్రేమను వాత్సల్యాన్ని చూపుతాడని అన్నారు. అమరకోశంలో శివునకు చెప్పిన వ్యాఖ్యానమును పరిశీలించినట్లయితే శివుడిని ఏరకంగానైనా పట్టు కుంటే ఆయన మనల్ని ఉద్ధరించగలరని అందులో చెప్పబడిందని అన్నారు. శివనామము పంచాక్షరి మంత్రములో దాచబడింది నమఃశివాయ అనేది నామము వేదములో చాల కట్టడి చేసి ఈ మంత్రాన్ని భక్తులకు అందించడం జరిగిందని అన్నారు. సజ్జనుల మనస్సును రంజింపజేసినట్లు శివుడి యొక్క మనస్సును మనం ఏ విధంగా రంజింపజేస్తామో ఆ శివుడి మనపై వాత్సల్యాన్ని చూపుతాడని అన్నారు. ప్రతీ భక్తుడిపై శివుడు ఒకే రకమైన ప్రేమలు చూపినప్పటికీ తనపై అధికంగా ధ్యానముతో ఆరాధన చేసేటటువంటి భక్తుడిపై కొంచం అధిక ప్రేమ చూపుతాడని అన్నారు. కరుమానుసారంగా శివుడు భక్తులపైన అనుగ్రహం చూపుతూ ఆధ్యాత్మిక చింతనను భక్తులలో కలిగింపజేస్తాడని అన్నారు. ప్రపంచమంతా శివనామస్మరణనే భక్తులకు మార్గమని శివనామస్మరణ జపించడం అనునిత్యం అవసరమని అన్నారు. అంతకుముందు శివునికి నమక చమకముతో పంచామృత అభిషేకం నిర్వహించి విశేష పుష్పార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారితో కలిసి భక్తి గీతాలు ఆలపించారు.

సత్య వొకేషనల్ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో


సత్య వొకేషనల్ కళాశాలను తనిఖీ చేస్తున్న డీఐఈవో

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎల్లమ్మగుట్టలో గల సత్య వొకేషన్ జూనియర్ కళాశాలను బుధవారం డీఐఈవో రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం ఫైళ్ల నిర్వహణ, కళాశాల నిర్వహణ జరగాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి కళాశాల సిబ్బంది, యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్టర్‌లను పూర్తి చేయాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి అంశంపై శ్రద్ధ పెట్టాలన్నారు. నిబంధనలు అతిక్రమించే ఏ కళాశాలపైన అయిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ధర్పల్లిలో సంవిధాన్ గౌరవ్ అభియాన్

ధర్పల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గురించి ప్రతి ఒక్కరికీ వివరించడమే సంవిధాన్ గౌరవ్ అభియాన్ లక్ష్యమని నాయకులు అన్నారు. 70 సంవత్సరాలుగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుతూ వచ్చాయని బీజేపీ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆదేశాల నేపథ్యంలో నవంబర్ 26, 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించడం దేశంలోని ప్రతీ పౌరులందరికి పవిత్రమైందన్నారు. జనవరి 11 నుంచి 26 వరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్క గంగారెడ్డి, గంగాదాసు, పెంటన్న, రాజేష్, సుమన్, రాజశేఖర్, శ్రీకాంత్, అమ్రునాయక్, జ్ఞానేశ్వర్, సంపటి గంగాదాస్, సాయిలు, నరేష్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జర్నలిస్టుల క్రీడాపోటీలు

సుభాష్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రీడా పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అదనపు డీసీపీ అడ్మిన్ బస్వారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ పోటీలలో ఇందూరు లెవెన్ జట్టు, నిజామాబాద్ లెవెన్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన ఇందూరు లెవెన్ జట్టు 16 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 131 పరుగులను చేసింది. ఇందులో అత్యధికంగా అంజు 31, దశరత్ 27 పరుగులు చేసి జట్టు స్కోర్‌ను పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ లెవెన్ జట్టు 16 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 86 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఈ పోటీలను బాపూజీ వచనాలయం అధ్యక్షుడు భక్తవత్సలం (డిల్లీ), కార్యదర్శి దాసులు తిలకించారు.

ధర్పల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సస్పెన్షన్

నిజామాబాద్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గణాజ్యోతిపై సస్పెన్షన్ వేటు పడింది. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం మధ్యాహ్న భోజన బియ్యం అక్రమాల ఆరోపణలపై వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి ఆమెను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఆమెపై మధ్యాహ్న భోజన బియ్యం అక్రమాలు, ఇతర అవినీతి ఆరోపణలు రాగా ధర్పల్లి ఎంఈవో విచారణ చేసి నివేదికను ఆర్‌జేడీకి సమర్పించారు. విచారణ ఆధారంగా గణాజ్యోతిపై ఆర్‌జేడీ సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ బృందం దాడి

● 6 సెల్‌ఫోన్లు, రూ.5900 నగదు స్వాధీనం

ఖిల్లా, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని నాల్గోటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని పంచముఖి హన్మాన్ మందిరం వెనక భాగాన ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేశారు. ఈ దాడిలో ఆరు సెల్ ఫోన్లు, రూ.5900 నగదు స్వాధీనం చేసుకుని ఇద్దరు విటులు, ఇద్దరు బాధిత మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు ఖచ్చితమైన సమాచారం ప్రకారం ఈ దాడి నిర్వహించారు. తదుపరి చర్యల నిమిత్తం వీరిని నాల్గోటౌన్ పోలీసులకు అప్పగించారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.160	రూ.255	రూ. 275
వెన్‌కాబ్(కిలో)	రూ.165	రూ.260	రూ. 280

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.81600	రూ.75300	రూ.960

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సంక్రాంతికి వస్తున్నాం (10.10, 1.10, 4.10, 7.10, 10.10)
స్క్రీన్-2 : డాకు మహారాజ్ (10.20, 1.25, 7.35, 10.40)
: ఎమర్జెన్సీ (హిందీ) (4.30)
స్క్రీన్-3 : గేమ్ చేంజర్ (12.00, 3.20, 6.40)
: ఎమర్జెన్సీ (హిందీ) (10.00)
స్క్రీన్-4 : ఎమర్జెన్సీ (హిందీ) (12.00)
: ఆజాద్ (హిందీ) (3.05, 10.15)
: పుష్ప-2 (6.10)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : సంక్రాంతికి వస్తున్నాం (1.25, 4.30, 7.25, 10.00)
స్క్రీన్-2 : సంక్రాంతికి వస్తున్నాం (11.00)
: డాకు మహారాజ్ (1.40, 4.30, 7.20, 10.20)
స్క్రీన్-3 : డాకు మహారాజ్ (11.00)
: గేమ్ చేంజర్ (1.35, 4.30, 7.30, 10.20)



దేవి : డాకు మహారాజ్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : గేమ్ చేంజర్ (11.30, 2.30, 6.30, 9.30)

- నిజామాబాద్ అర్బన్